# ఉ...ఊహ ం...సరె!

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

**A**

సాయంత్రం నుంచి కు ుస్తున్న వర్షం ఇందాకే తగ్గింది. కిటికీ తలుపులు ుసింది శారద.

మెత్తని మట్టివాసన గదిలో కి మెల్లగా ప్రవేశించి, ఆమె జడలోని విరజాజుల ువాసనకు తోడై వింతగా ఉంది.

సన్‌షేడ్ నుంచి ఒక్కొక్క చ క్కగా వర్షపునీరు పడుతోంది. మారంగా చంద్రుడు తలంటుకు న్న చిన్న పాపాయిలా న్నాడు. చెట్లు ప్రశాంతంగా, యిగా వూగుతూ మా ప్రేమ తొలిరోజుల్లోని మబ్బుప న హాయైన ఉదయాన్ని గుర్తు చేస్తున్నాయి.

ఫ్యాన్ వేసింది శారద.

తెల్లని చీర, జాకెట్. మెడలో పచ్చగా రుస్తున్న మంగళ సూత్రం. నుదుటిన చిన్న బొట్టు, ప్రశా ంగా, స్వచ్ఛంగా ఉన్న పెద్ద కళ్ళు. ఆమె రిజర్వుడ్‌నెస్‌ను సూచి కనుబొమలు, పెద పెదవులు...

శారద నాకు చాలా నచ్చుతుంది. దేవు ు నాకోసమే శారదను సృష్టించి, నా జీవితంలో ఒక భాగాన్ని చే మోనని ఎన్నిసార్లు అను కున్నానో తెలియదు కాని ప్రతిరోజూ కనీ ు ఒక్కసారైనా అలా అనిపిస్తుంటుంది.

''ఏంటి! ఆలోచిస్తున్నారు?'' అడిగి ి శారద స్లిప్పర్స్ విడిచి మంచంపై కాళ్లు పెట్టుకుని మఠం ుకుని కూర్చుంటూ.

మెల్లగా ఆమె ఒడిలో వాలిపోయి చెప్పాను- ఆమె చెంపలపై చేతులు వేసి ''నువ్వు నాకు అసలు ఎందుకు నచ్చావని ఆలోచిస్తున్నాను?''

శారద కొంచెంగా నవ్వుతూ నా నుదుటిని ముద్దుపెట్టుకుని అడిగింది.

''ఎందుకు నచ్చానేం?''

గుండెల్లో ప్రేమ ఒక్కసారిగా పొంగినట్లయ్యింది. ఆమె చేతిని గట్టిగా పట్టుకుని ఆమె కళ్లల్లోకి చూస్తూ చెప్పాను. ''ఇదిగో ఇలా ప్రేమగా చూస్తావే! అందుకే నచ్చవు. ఇంత ఆప్యాయంగా నన్ను ముట్టుకుంటావే అందుకే నచ్చవు! నాకెంత గాఢంగా నచ్చేస్తావో అందుకే నచ్చవు!...నువ్వు తప్ప ఆలోచనల్లో కూడా నాకింకో ప్రపంచం లేకుండా చేసేస్తావే అందుకే నచ్చవు?''

శారద నన్నింకా దగ్గరకు తీసుకుని గుండెల్లో ప్రేమంతా ఒక్కసారి వెల్లువవుతోంటే చెప్పింది చాలా ప్రేమగా ''అయ్ లవ్ యూ రా... అయ్ లవ్ యూ!''

''నన్నేం ప్రేమించనక్కర్లేదు నువ్వు'' అన్నాను గారంచేస్తూ.

''నేను కాకపోతే ఈ మొహాన్ని ఇంకెవరు ప్రేమిస్తారేం?'' అల్లరిగా అంది నా ముక్కు పట్టుకుని లాగుతూ.

''బోలెడుమంది ప్రేమిస్తారు. కో అంటే కోటిమంది ప్రేమిస్తారు!''

''సరె పో అయితే ఆ కోటిమందిని ప్రేమించుకో'' దూరంగా జరుగుతూ అంది.

ఆమెను దగ్గరగా లాగుతూ అన్నాను ''కోటిమంది ప్రేమిస్తారు. సరే... మరి నువ్వు లేకుండా నేనుండలేను కదే నా ప్రాణమా!''


''అబద్ధం'' అంది శారద చిరుకోపంగా పెనుగులాడుతూ.

''లేదురా! నిజమే''

''ఊహు! అబద్ధం''

''నిజంరా నిజంగా నిజం'' శారద నుదుటిపై ముద్దుపెట్టుకున్నాను.

కొంతసేపు మౌనంగా ఆమె సాంగత్యంలోని హాయిని అనుభూతిస్తూ అలానే ఉండిపో



**గిరి**

యాను.

''ఏదైనా చెప్పు'' అంది శారద.

''ఏం చెప్పను?''

''ఏదైనా''

నా క్రాఫ్ సర్దుతూ మళ్ళీ ఏదో గుర్తొచ్చినట్టు ంది ''ఏయ్ ఒక కథ రాయవా''

''కథా?''

''వూ! అప్పట్లో రాసేవాడివి కదా మళ్ళీ రా . ఈమధ్య నాకు నువ్వు ఉత్తరాలు కూడా రాయట్లేదు. అందుకే కథ రాయి''

''సరే రాస్తాలే''

''సరే కాదు ఇప్పుడే రాయి!''

''ఇప్పటికిప్పుడంటే ఎలా? ఏదైనా మంచి ( ఆలోచించాలి కదా''

''ఏదో థీమ్ ఎందుకు? మన జీవితాల్లో జ( ందే ఏదైనా తీసుకుని రాయి''

ఇక వదిలేటట్టు లేదని ''సరే అయితే పేపర్ ర్ ఇవ్వు. అలానే నువ్వు కూడా ఏదైనా రాయి... నాకో ఉత్తరం రాయి''

''ఊహూ! నువ్వు రాస్తోంటే నేను నిన్ను చూ కూర్చుంటా!''

''అలా వద్దు. నువ్వు ఈలోగా నాకు ఉత్తరం స్తానంటేనే నేను కథ రాస్తాను''

''సరే రాస్తాను'' అంది శారద.

ఇద్దరం రెండు దిండ్లు తీసుకుని ఒళ్ళో పెట్ట ని మంచానికి చెరో వైపు కూర్చున్నాం.

కాసేపు ఆలోచించి కథ రాయడం మొదలుపె ్టాను.

★ ★ ★

మా పెళ్ళైన తరువాత రెండో దీపావళి అది. ర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. వర్షం వల్ల రోడ్డు అం నిర్మానుష్యంగా ఉంది. ఎలక్ట్రిక్ వైర్లకు చుట్టుకున్న గాలి టాలు అమాయకంగా తడుస్తున్నాయి. ఆకాశంలో ఒక్క బ్బు లేదు. మరి వర్షం ఎక్కడి నుంచో.

గుమ్మంలో నుంచొని కాసేపు వర్షాన్ని చూసి వర్షపు తుంపర హాలును తడుపుతుంటే తలుపు మూసి లోపలకి వచ్చాను.

బెడ్ మీద కూర్చోబోతూ టేబుల్‌పై నుండి సిగరెట్ పెట్టె తీసాను. అగ్గిపెట్టె కోసం వెదికితే దొరకలేదు. సిగరెట్ తీసుకుని లాల్చీ జేబులో వేసుకుని పెట్టె టేబుల్‌పై పెడుతూంటే నవ్వొచ్చింది. ఇంజనీరింగ్ చదివే రోజుల్లో ఇలాగే ఒకటి, రెండు సిగరెట్లు కొనుక్కొని ఇంజనీరింగ్ డ్రాయింగ్ క్లాసుల్లోంచి బయటకు వచ్చి ల్యాబ్ వెనకాల కాల్చేవాళ్లం ప్రొఫెసర్లకి తెలియకుండా. మళ్ళీ ఇప్పుడు నా ఇంట్లో నేను ఇలా శారదకు తెలియకుండా కాల్చాల్సి వస్తోంది.

వంటింట్లో శారద బీట్‌రూట్‌తో ఏదో స్వీట్ తయారుచేయడానికి కుస్తీ పడుతోంది. నేను వంటింట్లోకి వెళ్లేసరికి నావైపు చూసి నిరసనగా తల తిప్పుకుని బీట్‌రూట్ తరగడంలో మునిగిపోయింది.

తను ఉదయం నుంచి నాతో మాట్లాడడం లేదు. మరీ అవసరమైతేనే నోరు మెదుపుతోంది. అని కూడా ముక్తసరి జవాబులే.

శారద ఫ్రెండ్ ఒకామె శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వెళ్తోంది. ఆ ట్రైన్ రాత్రి తొమ్మిదింటికి రావల్సింది. లేటయి అర్ధరాత్రి రెండున్నరకు వైజాగ్‌కు వచ్చింది. ఆ టైమ్‌లో శారద నన్ను లేపి తనను రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లమంటే ''ఆమె హైదరాబాద్ నుంచి మళ్లీ శ్రీకాకుళం వెళ్తుందిగా రెండ్రోజుల్లో! అప్పుడు కలుద్దాంలే'' అని అటు తిరిగి పడుకున్నాను.

తనని స్టేషన్‌కు తీసుకెళ్లలేదని అలక. నాకు కూడా బాధనిపించింది అలా చేసినందుకు. మరిప్పుడు టైమ్ మెషీన్‌లో వెనక్కి వెళ్లి జరిగిందంతా మార్చేయలేను

## వాసి తగ్గిందా?

**యూత్ సినిమాలొచ్చాక సౌందర్య, రంభ, రమ్యకృష్ణ, రోజాల లాగే రాశి కూడా బ్యాక్ అయిపోయింది. త్రినేత్రం, పోలీస్ సిస్టర్స్ తరువాత చెప్పుకోదగ్గ చిత్రాలేవీ లేవు. అందుకే ఇక ఇక్కడ ఉండలేక తమిళ రంగానికి చెక్కేయాలని అనుకుంటోంది. తెలుగులో అవకాశాలొస్తే తప్పక నటిస్తానని అంటోంది. తక్కువ రెమ్యూనరేషన్‌కైనా నటించడానికి సిద్ధమేనట. నిర్మాతలెవరైనా ట్రై చేయచ్చు.**

**-ప్రియ**



కదా. అందుకే బ్రతిమాలే ప్రయత్నాలు కొన్ని చేసి విఫలమయ్యాను.

ఉదయం నుంచి ''ఊ... ఊహు... సరే''లు తప్ప ఇంకేం రావడం లేదు శారద నోట్లోంచి. ఫలితంగా దానికితోడు నిన్న మంచి మూడ్లో ఉన్నప్పుడు తను చెప్పినట్లే వింటానని, నాచేత సిగరెట్స్ కాల్పించే బాధ్యత తనదేనని వాగ్దానం చేశాను. తను ఉదారంగా రోజుకి రెండు సిగరెట్స్ చొప్పున నెలరోజులు కాల్చి ఆ తర్వాత పూర్తిగా మానెయ్యాలని ప్రణాళిక వెయ్యడం, నేను రెండు తప్ప కాల్చననీ, అవీ ఆమె ఎదురుగానే కాలుస్తాననీ మాట ఇచ్చి ఆఖరి సిగరెట్ 11.49 పి.యం.కి కాల్చేసి సిగరెట్ పెట్టె తనకి స్వాధీనం చేసాను.

మా అగ్రిమెంట్ ప్రకారం ఇందాక కాఫీ తాగుతూ నా కోటాలోని మొదటి సిగరెట్ ఇవ్వమని అడిగితే మొత్తం పెట్టె తెచ్చి బెడ్ మీద పడేసింది. ''నీ ఇష్టం ఎలా కావాలంటే అలా తగలడు'' అన్నట్టుగా. అప్పుడు నేను సిగరెట్ కాలిస్తే బావోదేమోనని వద్దన్నట్టుగా ఊరుకొన్నాను.

కానీ ఇప్పుడు కాల్చాలనిపిస్తోంది. ముందు శారదను మంచి చేసుకోవాలి. లేదంటే అనవసరంగా ఇంతమంచి వర్షపురోజు వృథాగా గడిచిపోతుంది.

''బీట్‌రూట్ తరుగుతున్నావా?'' అనడిగాను ఏదో ఒకటి మాట్లాడాలని.

అడిగిన తర్వాత 'ఇదేం ప్రశ్న! ఎదురుగా తను తరగడం కనబడుతోంటే' అని అనుకున్నాను.

''ఊ'' అని జవాబొచ్చింది.

వాతావరణం వేడిగా ఉన్నట్టనిపించింది. ఇప్పుడు అగ్గిపెట్టె అడిగితే వాతావరణంలోని

ఉష్ణోగ్రత అతి వేగంగా పెరిగిపోతుందేమోనని ( ాగానే మౌనంగా నుంచొన్నాను.

తనతో ఎలాగో ఒకలా మాటలు కలపాలని ళ్లీ అన్నాను.

''మొన్న సైట్ నుంచి వస్తుండగా చూసాన బజార్లో బీట్‌రూట్ అమ్ముతు న్నారు. తెద్దాం అనుకుని మళ్లీ మర్చిపోయాను ఏడ్చినట్టుంది. అసలు ఏం మాట్లాడేనో నాకే అర్థం కాలేదు. శారద నన్ను ్తించుకోకుండా నేను పక్కన ఉన్నా లేనట్టే తన పనులు చూసుకుంటుంటే స్టర్ ఇండియా' సినిమా గుర్తొ చ్చింది. అందుకే హిస్టరీ మెయిన్ వాళ్లను ప్రే చకూడదు. ప్రేమించినా పెళ్లి చేసుకోకూడదు. గాంధీ విధానాలు, ఝాన్సీ( ్భాయి సాహసం వీళ్లకెప్పుడూ మనసులో మెదులుతుంటాయి. ఏ బోటనీ ( ్మాయినో చూసుకుంటే పాపం వీళ్లకి మౌన వ్రతాలు, సత్యాగ్రహాలు తెలియవు ుక హాయిగా ఉండొచ్చు).

బీట్‌రూట్ తరగడం అయిపోయింది. బీ ్‌రూట్ పక్కనపెట్టి, కత్తిపీట కడ గడానికి బయటకు వెళ్లింది. ఈలోగా అగ్గిపెట్ కోసం చురుగ్గా వెతికాను. అగ్గి పెట్టె దొరకగానే సిగరెట్ తీసి వెలిగించబోతో ే శారద వస్తున్నట్టు పట్టీల శబ్ద మైంది. వెంటనే సిగరెట్, అగ్గిపెట్టె స్టౌవ్‌పై ను అటకపై పెట్టేసాను.

సైట్ శారద నన్ను చూసి పరాయి మగాడ్ని ాసినట్టు, గుమ్మంలోనే నిలబడి పోయింది. 'నువ్విక్కడ్నించి కదిలితే నే వెళ్లి ( చేసుకోవాలి' అని అర్థం వచ్చేలా చూస్తూ 'ఒసే గయ్యాళి డార్లింగ్, టూమచ్ ్తున్నావే' అనుకుంటూ పక్కకి జరిగాను. కత్తిపీట పక్కన పెట్టి బూర్లెమూక ు స్టవ్ మీద పెట్టి నీళ్ళు పోసి స్టవ్ వెలిగించింది.

ఏమీ మాట్లాడకుండా దొంగచూపులు ( ్తూ నుంచొంటే అనుమానం వస్తుందని ''నేనేమైనా హెల్ప్ చెయ్యాలా'' అ ను ప్రేమగా.

''ఊహూ'' అంది సీరియస్‌గా వద్దు అ( ర్థం వచ్చేట్టు.

మరో పక్లను సైంటిస్టులు తమ తమ ప్ర ాగశాలల్లో బీకర్లలోని రసాయనా లను టెస్ట్ చేసేట్టు బూర్లెమూకుడులో నీ ు నిశితంగా పరిశీలిస్తూ నుంచొంది.

★ ★ ★

కథ రాయడం ఆపి తలపైకెత్తి చూస్తే ఏ( ాయకుండా నావైపే చూస్తూ కనప డింది శారద. ''ఏయ్ ఇడియెట్. నువ్వేం చే( ్నావు రాయకుండా. నేనిక్కడ ఇంత కష్టపడి జరిగిందంతా గుర్తుచేసుకుని ( ్తోంటే'' అంటూ నా కాగితాలు పక్కన పెట్టి, తన దగ్గరకు వెళ్లి తన కాగితాల ాక్కోవడానికి ప్రయత్నించబోతే మరోవైపుకి కదిలి తన కాగితాలు దిండు ంద దాచేసి చెప్పింది-

''మిస్టర్ నువ్వు నన్ను డిస్టర్బ్ చేస్తున్నావ ఇది నేరం''

''అసలు నువ్వు రాస్తోంటే కదా స్టుపిడ్, ్ను డిస్టర్బ్ చేయడానికి''

''ఇదేం కాపీ చేయడం కాదు. ఆపకుండ ాసేయడానికి చాలా రోజుల తర్వాత రాస్తున్న లవ్‌లెటర్. సో మైడియర్ ( పిడ్! లెట్ మీ టేక్ సమ్ టైమ్ టు సీ యు ది బెస్ట్. నౌ ప్లీజ్ గో బేక్ అండ్ కం ్యూ యువర్ స్టోరీ!'' ముద్దుగా మొహం పెట్టి చెప్పింది.

''ఏం! నువ్వు నిజంగా లెటర్ రాస్తుండ( ్తే కాస్సేపాగి అప్పుడు చెప్తా నీ పని'' అని వెనక్కొచ్చి నా కథ మళ్లీ మొదలె ను.

★ ★ ★

మరుగుతున్న నీళ్లని సైంటిస్ట్‌లా చూడడం ఆపి అటకవైపు చూసింది ఏదో వెతుకుతున్నట్టు.

''ఏంటి పంచదార డబ్బానా? నేనిస్తాను. నువ్వు మోయలేవు'' అన్నాను. తను అటకమీదున్న డబ్బా లాగిందంటే సిగరెట్, అగ్గిపెట్టె, బూర్లె మూకుడులో పడతాయి. అప్పుడు పరిస్థితులు ఇంకా విషమిస్తాయి. లేదా అలక నిరవధికం అవ్వచ్చు. ఇవన్నీ ఊహించి ముందు జాగ్రత్తపడ్డాను.

అక్కర్లేదు అన్నట్టుగా ముఖం గంభీరంగా పెట్టి డబ్బా అందుకోబోయింది మునివేళ్లపై లేచి.

''నేనిస్తాను'' అంటూ నేనూ డబ్బా లాగాను.

ఏమైందో తెలియదు. డబ్బా జారి నా తల మీద పడి, మూత ఎగిరి శారద తల మీద టోపీలా ఉండి పంచదార గదంతా పడింది.

శారద కళ్ళు పెద్దవి చేసి నా వైపు కోపంగా చూస్తోంది నడుంపై చేతులుంచు కుని. ఆమె తలపై పంచదార డబ్బా మూత కొద్దిగా ఊగుతూ అలానే ఉంది.

నా సిగరెట్ కోసం చూసాను అటక మీద ఉందేమోనని. అక్కడ లేదు. బూర్లె మూకుడులో తేలుతూ కనిపించింది.

★ ★ ★

కథ పూర్తిచేసి పక్కన పెట్టి వేళ్ళు విరుచుకుంటుంటే శారద మంచం మధ్యలో కూర్చుని నా వైపు చేతులు చాచింది. నే వెళ్లి తన ఒళ్ళో తలపెట్టుకుని పడుకుని ''నా లెటర్ ఏదీ'' అనడిగాను.

తను నేను రాసిన కథను తీసుకుని ''నువ్వు ఫీలవ్వనంటే ఇస్తాను'' అంది స్కూల్లో తప్పుచేసిన పిల్లలా మొహం పెట్టి.

''ఏం రాయలేదా?'' చిన్నగా అరిచాను నేను కష్టపడి రాసిన కథను తల్లు కుంటూ.

''రాసాను. కానీ రాయనట్టే. ఎందుకంటే...'' అని ఏదో చెప్పబోతోంటే

''సరే.. ఏదో ఒకటి ముందు ఇవ్వు'' అని తన పేపర్ తీసుకున్నాను.

శారద నా కథ చదవడం మొదలుపెట్టింది.

నాకేమో ఇలా రాసింది.

''నువ్వూ నేను ఒకటైన తర్వాత జీవితం రెండయ్యింది.

అందులో ఒకటి కలయిక...రెండోది విరహం'

ఈ రెండు లైన్ల అద్భుతమైన వ్యక్తీకరణ ఒక పెద్ద ఉత్తరం కన్నా ఎక్కువే అను కుంటూ కథ చదువుతున్న తన ముక్కు పట్టుకుని అడిగాను.

''పెళ్ళైన తర్వాత మనం దూరంగా ఉన్నదే లేదు కదా మరి ఈ విరహం ఏంటి?''''తమరు ఆఫీసుకు వెళ్లి వచ్చేంతవరకూ రోజుకి పది గంటలు విరహం కాక మరేంటి మైడియర్ క్యుపిడ్''

తన చేతుల్లోని నా కథను తీసి పక్కన పెట్టి తనని దగ్గరగా తీసుకున్నాను. ప్రేమ వర్షపు తుంపరలా మత్తుగా కమ్ముతోంటే ఆమెతో అన్నాను-

''థాంక్స్ ఎలాట్ ఫర్ లవింగ్ మీ దిస్ మచ్''.

ఆమె ''వెల్‌కమ్'' అని చిలిపిగా నవ్వింది. ☆

